౧౧

# సృష్టిలో తీయనిది

[నా జీవితంలో భగవంతుడు ప్రసాదించిన గొప్పవరం - ఒకానొక స్నేహం ఆ స్నేహ బీజం మద్రాసులో ఒక సంజవేళ - అంకురించింది; పూలు పూచింది; నాజీవితం నిండా పరిమళాలు వీచింది; వీస్తుంది.

ఆస్నేహం — అటువంటి మరొక స్నేహం మరి ప్రపంచంలో వుండ బోదని నేను గర్వించే స్నేహం — ఎంత పరిపూర్ణమయినదంటే, ఏనాడో ఒకనాడు ఈ నిండుకుండ తొణికి ఒలికి పోతుందేమోనని భయం వేస్తుం టుంది. ఇంత పాలకడలిలోనూ ఎక్కడినుండో ఒక విషబిందువు పడు తుందేమోనని శంక కలుగుతుంటుంది.

ఆ భయాన్నిపోగొట్టుకోవడానికనా —

అన్ని బంధాలకన్నా పవిత్రమైన స్నేహబంధానికి జోహారుగానూ — రాసిన ఇది, కథ కాదు, నాలో ఒక భాగం.

నెలరోజులకు పైగా అస్వస్థుడిగా వుండగా మనసులోకి ప్రవేశించిన ఈ కథను కొద్దికొద్దిగా చెప్పగా చిత్తును నా శ్రీమతి రాసింది. ఆ తర్వాత

ఆరు నెలలు పట్టింది కథను ముగించడానికి. ఈకథ ప్రచురింపబడి నాక పాఠకులనుండి వచ్చిన వుత్తరాలు నేను జీవితంలో సంపాదించిన పెన్నిధులుగా భావిస్తుంటాను.

ఈ కథలోని మహాలక్ష్మి కర్నూలులో వుండేది. నేను తేలుమందు నమ్మే వాడికోసం—అరచేతిలో తేలుని పట్టుకు నిల్చున్నది మద్రాసు 'ఫోర్ట్' స్టేషన్ ఎదుట చెట్టుక్రింద. కేకలు తినడం, పోలీసులు నూరి బయట వదలడం మొదలయినవన్నీ వేర్వేరు వ్యక్తులతో వేర్వేరు సమయాలలో మద్రాసులో జరిగాయి.

పోతే జయంతి—పూర్తిగా ఊహించిన పాత్ర. ఆమెకు మిత్రులిద్దరూ ప్రేమించడం – అన్నదికూడా నూటికి నూరు పాళ్లు ఊహాగానమే. కథకు 'బలం' కోసం ఈ 'ప్రేమ'ను చేర్చడం జరిగింది.

ఇదమిత్థం – అని ఒక ఉద్దేశాన్ని వుంచుకుని, దానిని నొక్కి చెప్పేందుకై పాత్రలను, సంభాషణలను, సంఘటనలను వర్ణనలను వాడుకునే కోవకు చెందుతుంది ఈ కథ.

మరొక్క చిన్న మాట.

తాను ఎంతో చక్కటి అపూర్వమైన చమత్కారాన్ని అందాన్ని కల్పననో, వాక్యాన్నో, వర్ణననో, మలుపునో తనరచనలో ఒక చోట రత్నంలా పొదిగి, పాఠకుడు ఆ రచనను అలా చదువుతూ వస్తు వస్తూ హఠాత్తుగా ఈ మిరుమిట్లు గొలిపే రత్నం ఎదుట పడి, ఆశ్చర్యపడి 'భళీ' అంటాడు కదా అని ఎదురు చూస్తాడు ప్రతిరచయితా.

కాని సాధారణంగా ఆ 'రత్నం' పాఠకుడి దృష్టికి అనకుండానే పోతుంది. పైపెచ్చు రచయిత అతి సామాన్యంగా భావించిన ఒక భాగాన్ని ఎత్తిచూపి "ఆహా! ఏమి రాశారండీ!" అంటాడు పాఠకుడు సంస్కార

సూచకంగా నవ్వి వూరుకుంటాడు రచయిత. ఇది అందరు రచయితలకూ ఒకప్పుడు కాకపోతే ఒకప్పుడు అనుభవంలోకి వస్తుందని నా ఊహ.

అట్లా పాఠకుడిని 'కనుక్కోండి చూద్దాము' అని నేను దాచిన 'రత్నం' ఈకథచివరి వాక్యం. మరి అది రత్నమేనా. అయితే ఎందుకు? లేక అది వుత్తి రాయేనా....మీరు గుర్తించకల్గితే ధన్యుడిని.

ఈ కథ శీర్షికకు తోడ్పడిన "సృష్టిలో తీయనిది స్నేహమేనోయీ" అన్న మధుర గీతాన్ని రాసినవారు శ్రీ ఇంద్రకంటి హనుమచ్ఛాస్త్రిగారనుకుంటాను వారికి నా కృతజ్ఞత!]

అలవాటు చొప్పున సాయిబాబు ఆ సాయంకాలం తన పెట్టి తెరిచాడు. బట్టలన్నిటినీ పక్కకు తొలగించి ఒక ఫొటోను తీసి చేతిలో ఉంచుకున్నాడు; ఓ నిముషం చూశాడు. 'చూసి రెండు నెలలయింది...' అనుకున్నాడు. ఆ ఫోటోను పెట్టేసి బట్టలు సర్ది పెట్టెను మూసేశాడు.

చూస్తుండగా ఏదో అలికిడయినట్లనిపిస్తే తిరిగి చూశాడు. మహాలక్ష్మి నిలబడిఉంది... పాతికేళ్ళు దాటని మహాలక్ష్మి. పగలు ఏడింటినుండి రాత్రి పదింటిదాక తన నూనె కొట్టులోనే తేలిమునిగే నరసయ్య అర్ధాంగి మహాలక్ష్మి.

ఆమె తనగదిలోకి అంత చొరవగా రావడం సాయికి ఆశ్చర్యం కలిగించింది. ఇందాకట్నుంచీ ఆమె ఇక్కడే నిల్చుందేమో... సాయికి కొద్దిగా కోపం కూడా వచ్చింది.

అయితే రూపాయిస్తే సర్దుకుంటానన్నాడు రవూఫ్. జీతం రాగానే ఇచ్చేస్తా నన్నాడు. ఇచ్చి వెళ్ళి కూచుని తన పని చూసుకోసాగాడు సాయి.

హెడ్‌క్లర్కు అతడి దగ్గరకు వచ్చాడు. ఆయన చేతిలో ఒక పొడుగాటిపట్టీ ఉంది—"చూడు సాయిబాబూ! ఎల్లుండి ఆదివారంనాడు మన ఆఫీసరువారి ఇంట్లో ఉపనయనం ఉంది. ఆసందర్భంలో అబ్బాయికి ఆఫీసువాళ్ళు ఒక ఉంగరం యివ్వాలని నిశ్చయించాం! అందుకని నువ్వో రెండురూపాయలయినా ఇవ్వాలి!" అని తేనెలొలుకుతూ పలికాడు ఆయన.

ఆ ఉపనయనం ఆహ్వానము ఏది తన పేరిటికి రాలేదని, అంచేత తను రెండు రూపాయిలు ఎందుకివ్వాలో తెలియదని అయినా తనదగ్గర ఒక్క రూపాయే ఉందని, గనక ఏమీఇవ్వ లేనని చెప్పాడు సాయిబాబు.

"ఇందాకా రవూఫ్‌కు అయిదు రూపాయలిచ్చావే..." అని ఎదుర్కొన్నాడు. హెడ్‌క్లర్కు.

సాయి చెప్పిన నిజం ఆయనకు పచ్చి అబద్ధమయింది.

సాయిబాబు మనసు వికలమయింది.

మనిషి మనిషిలా ఎందుకు అనుమానించాలి? ఎందుకిలా వేటాడాలి? రోగం, దారిద్ర్యం, భూకంపం, మరణం—ఇలాటి చిక్కులు ఎన్నో ఉండగా—అవన్నీ చాలవన్నట్లుమనిషి

పోయిందట. సాయి రాశాడు. తాను వెళ్లేసరికే చాలా నీరసంగా ఉందట. ఒక్కరోజు జ్వరం వచ్చిందట. మర్రోజు పొద్దున లేచి అవీ, ఇవీ మాట్లాడి పడుకుందిట. మళ్లీ లేవలేదట.''

''ఎంత కష్టమండీ అన్నయ్యకు... అసలే ఈ మధ్య ఏవిటోగా అయిపోయాడూ...''

''నిజం జయా! సాయి మునుపటిలా లేడు ఈసారి సాయి వస్తే, బలవంతాన్నైనా మనింట్లో ఉంచుకోవాలి...''

''నిజమేనండీ–ఆయన ఆరోగ్యం బాగుపడగానే చక్కటి అమ్మాయిని చూసి పెళ్లిచేయాలి–''

''తమరా పెళ్లిలో పెత్తందార్రై వెలిగిపోతారన్నమాట–''

జయంతి నవ్వింది.

''మరి జయా! ఈ లోపుగా మన అమ్మను కూడా వచ్చేస్తే, అమ్మా, కూతురూ కలిసి జోరైన సందడి చేస్తారన్నమాట''–

–వారం గడిచింది. పదివారాలు గడిచాయి. సాయి రాలేదు. అతడినుండి ఉత్తరమూ రాలేదు.

